దేవి పిల్సు REGD

వాడండి ముఖ్యంగా అలస్యమైన, శ్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక, ఆగిపోయినబహిష్టకు

SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS. SEENU & CO., MADRAS-21



దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు మొదలగునవి ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి : 26, నార్త్ ఉస్మాన్ రోడ్, మద్రాసు-17





GLANDINER
Ayurvedic
BREAST MASSAGE OIL
FOR FEMALE
Made in India by
BESTON HERBAL PRODUCT
99, DURGA CHARAN DOCTOR ROAD
Post Box No 11241, Calcutta-700014
ORDER HONOURED BY V P P.
3 Phials Rs. 24.75   6 Phials Rs. 49.50
Postage Rs. 6.80   Postage Rs. 8.30
Wanted Dealers & Stockist
All prices including Sales Tax



లతకు పందిరే అందము! మహిళకు



శ్రీ ఆభరణములే అందము!

స్థాపితం: 1964   గ్రాము: శ్రీగోల్డు
ఫోను: ఆఫీస్: 235 * రెసిడెన్స్: 785

శ్రీగోల్డు కవరింగ్ వర్క్సు REGD
P.B.No.35. శ్రీమహల్ మచిలీపట్నం A.P.


ఆకాశం మేఘావృతమయివుంది. రోడ్లన్నీ బురదగా చితచితలాడుతున్నాయి. వుండి వుండి ఒకజల్లు కొట్టిపోతూవుంది. చలి చలిగా వుంది. చీకటిపడింది. వీధుల్లో దీపాలు వెలిగాయి. గాలిస్తంభించి వుంది.

రావ్ కిటికీ దగ్గర కూర్చుని పైపు పీలుస్తున్నాడు. అతని చెవుల చుట్టూ మఫ్లరు వుంది; శరీరాన్ని కప్పిన స్వెటరు కూడా చలిని ఆపలేక పోతూవుంది. రాత్రి చిరాగ్గావుంది. ప్రశాంతమయిన ఆ నిశ్శబ్దం భరించలేనిదిగా అనిపిస్తూవుంది. అస్పష్టత గణనీయంగా అతన్లో సంచలనం కలిగిస్తోంది.

ఫోను మ్రోగింది. మాట్లాడాడు.

'హల్లో!'

అవతలి వైపు నుంచి ఎవరో ఏదో చెప్పారు; క్షణాల్లో ఉద్వేగంగా-ఉషారుగా అయిపోయాడు.

రావ్ మొహం వెలిగింది— గడగడ ఏదో మాట్లాడేడు రావ్— ఫోన్లో. మరునిముషం గబగబ క్రిందికి దిగివచ్చేడు. కుర్రాడి— ఇంటిని జాగ్రత్తగా చూసుకోమని చెప్పి 'గారేజి' తలుపు తెరిచేడు. కారు బుర్రున కదిలి రోడ్డుమీదకి దూసుకు పోయింది.

పెద్ద జల్లు కొట్టింది. వీధి వీధా కొన్ని నిముషాన ఆగిపోయింది కాసేపట్లోనే.

రోడ్లన్నీ జలమయమయిపోయేయి. సెలయేరుల్లా పారేయినీళ్ళు. రావ్ భార్య ఉష ఊరికి వెళ్ళి నెలరోజులయింది. ఎప్పుడు తిరిగి వస్తుందో తెలీదు. ఉత్తరాలు రాయడంలో తను లేజీ! పెర్వర్టెడ్. కేర్‌లెస్-అని రావ్ అభిప్రాయం. ఆఫోను — సింగ్ ఇంట్లో పార్టీకి తప్పకుండా రమ్మంటాడు. అదీ— మగ! డాన్సు కూడావట. డాన్సుచేసి చేసి మందు కొట్టి— ఎవరికి ఎవరో. తనకి డాన్సర్‌గా అనర్కిల్లో గొప్పపేరు. అందరూ తనతో డాన్సు చేయాలని ముందుకు వస్తారు.

కారు దూసుకు పోతోంది. ఊరి మధ్య సందుల్లో ఎంత ఇరుకు!

ఉక్క. భరించరానంతటి ఉక్క. రావ్ నుదుటి మీద చెమట్లు పట్టాయి. ఆ చెమట్ల ముత్యాల్ని కర్చీఫ్‌తో అద్దుకున్నాడు. రెస్ట్‌లెస్‌నెస్.

సింగ్ మంచి సోషల్‌మాన్. అతనూ తనలాగే బిజినెస్‌మాన్. సింగ్ భార్య మంచి

పొణుగు వెంకటేశ్వరరావు

# సోషల్ లేడీ



సోషల్ లేడీ. ఆవిడ బుగ్గలు, పెదాలు హోరు రిప్త్సయ్. అబాడీది పర్‌ఫెక్ట్ షేప్. అందుకే తనలో ఆ కోరిక. అజ్ఞాతవాసం చేస్తూ వున్న ఆ కోరిక వయస్సు రెండు సంవత్సరాలు. రాక్షసమయిన ఆ కోరిక తనలోనే జ్వలిస్తూ వుండింది. వుంటుంది. ఫెంటాస్టిక్.

అంతచిత్తడి నేలలోనూ జనం గజిబిజిగా తిరుగుతు వున్నారు. క్రాస్‌రోడ్స్ జంక్షన్ దగ్గర ట్రాఫిక్ జామయింది. అరగంట పైగా పట్టింది. ఆడామగా-చిన్నా చితకా, ముసలీ ముతకా జనాలు వర్షంలో తడుస్తూనే తమ పనులు చక్కబెట్టుకుంటున్నారు.

సింగ్ భార్య సుష్మ సుష్మ ఈ జెన్యూన్ లేడీ. ఇంకా టీన్స్‌లోనె వుంది.

సుష్మ. సుష్మ. అని అని యాంత్రికంగానే అస్పష్టంగా గొణిగాడు, రావ్. ఆ ఆలోచనలు రావ్‌ని కాల్చుకు తింటున్నాయ్. సుష్మ అతనిగుండెల్ని నలిపేస్తోంది. ఏమయినాసరే ఇవేళ సుష్మని అందుకోవాలి-అనుకున్నాడు. ఒక దృఢమయిన నిశ్చయానికి వచ్చాడు. సుష్మ అందాన్ని స్వంతం చేసుకోవాలి ఈ రోజు!

అమ్మయ్య! ఎట్టకేలకు గమ్యస్థానం చేరువయింది. ఉర్వీరోడ్స్.

చాలామంది ఆడామగా చేరినట్టున్నారు.

సింగ్ బంగళా వెలుగుల్లో మెరుస్తోంది. ఆ బంగళా ఎదుట కార్లు, రకరకాల కార్లు. మగాళ్లు పైప్‌లు పీలుస్తూ పోల్లు కబుర్లు. లేడీస్ పవిట్లు సవరించుకుంటూ-అంగాంగ ప్రదర్శనలు చేస్తూ వసపిట్టలులాగా వాగుడు.

రావ్‌ని చూసి సింగ్ భార్య ఎదురుగా వచ్చింది ఆన్నరటి పెదాల్ని, బుగ్గల్ని కసిగా చూస్తూ పెదాల కొరికి చిరునవ్వుతో సుష్మకి విష్ చేశాడు రావ్. పార్టీ మొదలయింది.

ఫారిన్ డ్రింక్ గ్లాసుల్లోకి ప్రవహిస్తూ వుంది. గ్లాసులో నుంచి గొంతుల్లోకి దిగుతోంది మంట. నరాల్ని కాల్చేసే మంట. మత్తు నందించే మంట కాల్చి పారేసే మంట. రికార్డు మొదలయింది. హాలులో సంచలనం. గెస్టులు లేచి జంటలుగా జత కట్టారు ఆ జంటలు డాన్సు ప్రారంభించేయి. స్టెప్స్ లయబద్ధమయిన స్టెప్స్; వూగిపోతూ తూగిపోతూ పాములాగ పడుముల్ని పెనవేసుకున్న చేతులు.

రావ్ విజృంభించేడు. అలుపు తెలియకుండా డాన్స్ చేశాడు. మిసెస్ మూర్తి, మిసెస్ రాజు, మిసెస్ శాస్త్రి ఎందరో చేతులు మారేరు. అలిసి కూలబడిపోయేరు.

సుష్మ అతని దగ్గరికి వచ్చింది. నవ్వింది. అందంగా మత్తెక్కించేలాగ నవ్వింది. 'మిస్టర్ రావ్. గుడ్ న్యూస్' అంది. ఆ మాటల్ని విన్పించుకోకుండా రావ్ ఆమెను అందుకున్నాడు. డాన్స్ ఆరంభించేడు. మ్యూజిక్ ఉఛ్చస్థాయిలో వుంది.

డాన్స్ ఉధృతంగా సాగింది. అతను ఉద్వేగంతో అడుగులు వేసేడు వూగి పోయేడు. అతని చేతుల్లో సుష్మ. స్వీట్ సుష్మ.

చాలాసేపు సాగింది డాన్స్. సుష్మ అలిసిపోయింది. రావ్ అలిసిపోలేదు. ఆమె చెవి దగ్గర నోరు పెట్టి రావ్ గొణిగాడు. 'సుష్మ డార్లింగ్.'

సుష్మ ఉలిక్కిపడి అతనివంక చూసింది. 'డార్లింగ్ నాకు నువ్వు కావాలి లెటజ్‌గో.'

సుష్మ కళ్ళు ఆశ్చర్యం నింపుకున్నాయి.

'నో. ఐ డోంట్ కేర్ ఎనీబడీ. ఆయ్ వాంట్ యూ. కమాన్. సుష్మ. కమాన్. ప్లీజ్.'

ఆ సందట్లో సుష్మని పక్కకి లాక్కుపోయేడు. ఆ చీకట్లోను చివాలున చూసింది సుష్మ; అతని కళ్ళు ఎర్రగా జ్యోతుల్లాగా

## మనవి

మా కార్యాలయానికి వచ్చి కథలు, కార్టూన్లు ఇచ్చేవారుకూడా వాటితో పాటు తగినన్ని తపాలా బిళ్ళలంటించిన స్వంత చిరునామాగల కవరు వుంచడం మంచిది. వాటిని తిరిగి చేతికి అందివ్వడం సాధారణంగా జరుగదని మనవి. సం.



దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

యూకాన్

పేలు, చుండ్రు
నివారిణి.
అన్నిషాపులలోదొరకును
మాన్‌ఫార్మా విజయవాడ-2 VTS

## స్వయం ఉపాధి

ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు పనులను పోస్టుద్వారా నేర్చుకొని సులభముగా పనిచేసి సంపాదించవచ్చును. అన్ని రహస్యములు ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో నేర్పబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :

**KALAIMATHI NILAYAM (A.S.)**
**Nanjai Thalaiyur - 639204**
**TAMILNADU**


# సోషల్ లేడీ!

వున్నాయి. రాక్షసంగా వున్నాయి. మత్తెక్కి వున్నాయి.

'రావ్. యూ ఆర్ ఫూలిష్.' అంది సుష్మ. 'యస్. అయామ్ మాడ్ కమాన్' అన్నాడు రావు 'స్వీపిట్. నేను మీ మిసెస్ గురించి ఒక వార్త చెప్పదలుచుకుంటు న్నాను. కాని మీరు.'...

'నో. నో, నన్ను అర్థంచేసుకో సుష్మా. అయ్ వాంట్యూ. ఐలవ్ యూ'. ఆగలేక పోయాడు

'దెన్. జస్ట్ వన్ మినిట్' అంది సుష్మ పెదిమ కొరుక్కుంటూ ఆలోచన్లోపడి.

'!! ?'

'డ్రస్ మార్చుకుని వస్తాను' అంది: రావ్ ఆనందంతో వూగిపోయాడు. ఇజిట్ సో సింపిల్.

'ఓ. కే.' నవ్వాను రావ్. నిముషాలే యుగాలుగా ఆత్రుతగా ఆమెకోసం రావ్ ఎదురుచూసాడు వచ్చింది. చరచర ప్రక్క గదిలోకి - స్వర్గంలోకి అడుగు పెట్టాడు రావ్ ఆమెతో.

పావుగంటయింది. ఉద్వేగం పారిపోయింది. ఉల్లాసం మిగిలింది.

హాల్లో ఇంకా మ్యూజిక్ సాగుతూఉంది. పార్టీ తారస్థాయికి చేరుకుంది. కోలాహలంగా వుంది. ఎవరిగొడవ వారిది. ఎవరూ కండిషన్‌లో లేరు.

సంతృప్తిగా, డ్రస్ చేసుకున్నాడు రావ్.

'మై డియరెస్ట్! థాంక్యూ,నౌ-లెట్స్‌గో' అన్నాడు కృతజ్ఞతా పూర్వకంగా. ఆమె భుజం చుట్టూ చేయి వేసి-తలుపు తీసాడు. ఒక్కసారిగా వెలుగు లోపలికి దూసుకు వచ్చింది.

'ఏమిటో అనుకున్నాను. యువార్ రియల్లీ వండర్‌ఫుల్ మిస్టర్ రావ్' అంది; ఆమె. రావ్ వెనుదిరిగి చూసాడు; ఆగొంతు - పరిచితమయ్యిందిగా అన్పించింది.

-అతని మొహంలో నెత్తురు చుక్క లేదు! తెల్లగా పాలిపోయాడు!

'ఆ సమయాన్కి అనుకోకుండా సాయంత్రం ఫ్లైటుకి దిగితే - ఏరో డ్రోములో సుష్మ కన్పించి తిన్నగా ఇక్కడికి లాక్కువచ్చింది నన్ను. సో. దటీజ్ వాట్ యువార్!'

# "ఆశలు"

స్పందించే హృదయం
చిరంజీవిగా వుండాలని
చిలిపి బతుకు కోరుతోంది
పరిమళించే సౌందర్యం
కలకాలం నిలవాలని
కమ్మని కలలు కంటోంది.
వికసించే ఆలోచన
జీవన రహదారిలో
విద్యుత్ జ్యోతి కోరుతోంది.
బ్రతుకు నడిపే జీవితం
మమతల మానవతా చరిత్రలో
మాణిక్యదీపం కావాలని అంటోంది.

— వేమకోటి.

## పార్టీ ఫిరాయింపుదార్ల స్వేచ్ఛ

(5 వ పేజీ తరువాయి)

వోటర్‌లను వంచించారంటూ కోర్టులో దాఖలు చేయబడ్డ దావా హర్షించ దగ్గది- పార్టీనుంచి వెళ్ళిపోయే వ్యక్తి ఆ పార్టీబలం మీద సంపాదించుకున్న 'సీటు'ను కూడా వదులుకొనే "రాజకీయ నీతి" లాంటిది- అంశలు అదృష్టలులేని ఈ పవిత్ర భారత దేశంలో రాదు కనుక- దానికి అవసరమైన మార్గం లేదా చట్టం-ఒకటి అన్వేషించడం రాజకీయ నాయకు లందరి కర్తవ్యమూను. ఐతే సామాన్యుడు ఐదేళ్ళ కోసారి తప్ప వీళ్ళకి కనపడని దశలో సామాన్యుని మాట ఎవరు వింటారు?...బజారునపడితే తప్ప...

— వీరాజీ

'అయాంసారీ ఉషా, సారీ. ప్లీజ్' అన్నాడు రావు; తల వంచుకుని.

'షటప్. అండ్ లెట్స్ గెటవుట్.' ఆజ్ఞాపించింది ఉష.

ఆమె వెనుకనే సిల్లీ లాగ నడిచి వెళ్ళేడు రావ్. ఆమె బయట కారు దగ్గరకు నడిచింది. లోపల సింగ్ ఇంట్లో పార్టీ కోలాహలంగా సాగిపోతూనే వుంది.

నల్లగా వున్న ఆకాశం జోరున దిమ్మరించటం మొదలు పెట్టింది.